# పునరుత్థానము - రక్షణ

## ( *The Resurrection and Salvation* )

—టామ్ హాలండ్

పునరుత్థాన అధ్యాయమగు 1 కొరింథీ 15 ను మనము చదివిన యెడల క్రీస్తు పునరుత్థానమునకును మానవుని రక్షణకును గల సంబంధమును తెలిసికొనగలము. మృతులలో నుండి యేసుక్రీస్తు లేచుటలో ఆయన దైవత్వాన్ని పరలోకము మనకు ప్రకటించినది. "యేసుక్రీస్తు మృతులలో నుండి పునరుత్థానుడైనందున పరిశుద్ధమైన ఆత్మనుబట్టి దేవుని కుమారుడుగా ప్రభావముతో నిరూపింపబడెను" (రోమా 1:7). అతిబలవంతుడైన మరణముపై మన ప్రభువు తనకు గల శక్తిని నిరూపించెను.

దైవావేశ లేఖకులు క్రీస్తు మరణమును గూర్చి యెక్కువ సమయమును వెచ్చించిరి. సిలువయందు మాత్రమే అతిశయించిన పౌలు తాను సిలువ వేయబడిన క్రీస్తునే ప్రకటించెననియు, తాను ప్రకటించు వర్తమానమునకు క్రీస్తుయొక్క మరణమే ఆధారమనియు వక్కాణించెను (1 కొరింథీ 1:23; 2:1-2). అయితే అతడు ప్రకటించు రక్షణ సువార్తలో క్రీస్తుయొక్క మరణమేగాక ఆయన పునరుత్థానము కూడ ఇమిడి యున్నదని అతడు బోధించెను (1 కొరింథీ 15:20).

క్రీస్తుయొక్క పునరుత్థానము క్రైస్తవుడు కూడ మృతులలో నుండి లేపబడునని చేయబడిన వాగ్దానము: "ఇప్పుడైతే నిద్రించిన వారిలో ప్రథమ ఫలముగా క్రీస్తు మృతులలో నుండి లేపబడి యున్నాడు" (1 కొరింథీ 15:20). క్రీస్తుయొక్క పునరుత్థానమును, మన పునరుత్థానమును నిరాకరించుట నాస్తికత్వ మగును. మానవుని రక్షించు దేవుని పథకములో ఆత్మీయ మరణము నుండి విమోచన మాత్రమే గాక (ఎఫెసీ 2:1, 2) భౌతిక మరణము నుండి శరీరము యొక్క విమోచన కూడ ఇమిడి యున్నది (రోమా 8:23).

మృతి నొందుటకుగాక జీవించుటకు దేవుడు మానవుని సృజించెను. మానవుడు జీవించుటకుగాను తగిన యేర్పాట్లను దేవుడు చేసెను; ఏదేను వనములో ఆయన జీవవృక్షము నుంచెను. మానవుని అవిధేయతవలన భౌతిక మరణమువలె శారీరక మరణము సంప్రాప్తమాయెను. దేవునికి వ్యతిరేకముగా పాపము చేయుటవలన దేవుడతని కొరకై సిద్ధపరచిన స్థలమును, జీవ వృక్షమును పొందే హక్కును మానవుడు కోల్పోయెను. అయితే మన ప్రభువు తన ప్రజలకొరకై సిద్ధపరచే స్థలములో జీవ వృక్ష ముండుటయే గాక, అది నిత్యము ఫలములను ఫలించును! (ప్రకటన 22:2).

---

**BOOK-POST**
Printed Book only

**To**

..........................................................

..........................................................

..........................................................


*From*
**S A T Y A W A K K U**
**P.O. Box 80**
**KAKINADA - 533 001**

# Christian Growth

*For more FREE sermon outlines and Bible study materials online, visit* ***https://christian-growth.com***

Christian-Growth.com offers sermon outlines, Bible studies, PowerPoint files, and gospel literature to inform and encourage Christians in all walks of life and in every part of the world. These materials are offered freely to all who wish to grow in grace and in the knowledge of our Lord and Savior Jesus Christ (2 Peter 3:18) and bear in their lives the "fruit of the Spirit" (Galatians 5:22-23).

You may use, copy, or distribute these outlines offline provided you do it free of charge. We hope you visit us often to find biblical material for your personal Bible study, sermon preparation, or Bible class. If you wish to share your faith with others on a personal basis, we have tracts on many religious topics that you might find useful.